# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>18.12.2025.</u>**

## <u>సంచలనం సృష్టించిన ఎ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ హత్య కేసులో కుటుంబ సభ్యులకు కఠిన కారాగార శిక్ష</u>

ఐదుగురిలో నలుగురు(A1to A3 &A5) 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, జరిమానా మరియు మరొకరికి (A4) 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని కృష్ణ లంక పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 217/2017 సెక్షన్ 302,201 r/w 34 IPC కేసులో నింధితులైన విజయవాడ లబ్బీపేట పోలీసు క్వాటర్స్ ఏరియాకు చెందిన A1 షేక్ నీలోఫర్ సుల్తానా(35 సం.), A2 షేక్ సద్దాం హుస్సైన్ (32 సం.) A3 షేక్ ఇమ్రాన్ హుస్సేన్ (31 సం.), A4 షేక్ జకీరున్నీసా (53 సం.) మరియు A5 షేక్ నజియా సుల్తానా (33 సం.) లపై నేరం ఋజువైనందున ది.18.12.2025 వ తేదీన గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ బి.అబ్రహాం గారు నింధితులలో నలుగురికి (A1to A3 &A5) ఒకొక్కరికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- చొప్పున జరిమానా మరియు A4 కు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ఫిర్యాది అయిన షేక్ సద్దాం హుస్సేన్ ది.**21.12.2016** తేదీన జీకొండూరు పోలీసు స్టేషన్ పరిదిలో తన తండ్రి అయిన షేక్ మహమ్మద్ అయూబ్ రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై జి.కొండూరు పోలీసు వారు క్రైమ్ నెం.199/2016 U/s 304 A ఐపిసి క్రింద యాక్సిడెంట్ కేసు నమోదు చేసి విచారిస్తున్న క్రమంలో ప్రత్యక్ష సాక్షి అయిన అయూబ్ తండ్రి ఇచ్చిన సమాచారం మరియు ఇంటి పరిసర ప్రాంతాలలోని సి.సి.కెమెరాల నిడివి ఆధారంగా ప్రమాదం జరగలేదని కుటుంబ సభ్యులే హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని గుర్తించి సదరు కేసును హత్య కేసుగా మార్చి కృష్ణ లంక పోలీసు వారికి ట్రాన్స్ ఫర్ చేయడం జరిగింది.

కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ చంద్ర శేఖర్ గారు క్రైం.నెంబర్ 217/2017 సెక్షన్ 302,201 r/w 34 I.P.C గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

ధర్యాప్తులో బాగంగా. ది.**19.12.2016** తేదీన వాళ్ళ ఇంటిలో దిన కార్యక్రమం జరిగినట్లు ఈ క్రమంలో బోజనాల విషయంలో హతుడైన అయూబ్ తమ్ముళ్ళకు మరియు కుమారులకు గిరిపురం సెంటర్ లో గొడవ జరిగినట్లు ఈ క్రమంలో అయూబ్ అతని కుటుంబసభ్యులను అసభ్యకరంగా తిట్టి అక్కడ నుండి పంపించేసినట్లు, అయూబ్ కు అతని కుటుంబ సభ్యులకు మధ్య ఆస్తి గొడవలు ఉన్న నేపధ్యం లో ఇంటికి వచ్చిన తరువాత ఇంటిలో కూడా అయూబ్ అతని కుటుంబ సభ్యులకు మధ్య గొడవ జరిగినట్లు ఆ సమయంలో అతని పెద్ద కుమార్తె నీలోఫర్ సుల్తానా బ్యాట్ తో తలపై గట్టిగా కొట్టగా అయూబ్ చనిపోయినట్లు, ఈ క్రమంలో కుటుంబ సభ్యులు అంధరూ కలిసి హత్య విషయాన్ని బయటకు రాకుండా రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు చిత్రీకరించాలనే ఉద్ధేశంతో హతుడిని కారులో వేసుకుని జీ కొండూరు మండలం వెలగలేరు వద్ద రోడ్డు పక్కన బాదులలో శవాన్ని పడవేసి, శవం పక్కన వారు వేసుకు వచ్చిన యాక్టివా పడవేసి రోడ్డు ప్రమాదం జరిగి మరణించినట్లు చిత్రీకరించి అక్కడ నుండి వచ్చేశారు.

విచారణ అనంతరం నింధితులైన  A1 షేక్ నీలోఫర్ సుల్తానా(35 సం.), A2 షేక్ సద్ధాం హుస్సైన్  (32 సం.) A3 షేక్ ఇమ్రాన్ హుస్సేన్ (31 సం.), A4 షేక్ జకీరున్నీసా (53 సం.) మరియు A5 షేక్ నజియా సుల్తానా  (33 సం.) ది.**13.04.2017** తేదీన ఇన్స్పెక్టర్ శ్రీ చంద్ర శేఖర్ గారు వారి సిబ్బందితో కలిసి అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ వేయడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నింధితులైన విజయవాడ లబ్బీపేట పోలీసు క్వాటర్స్ ఏరియాకు చెందిన A1 షేక్ నీలోఫర్ సుల్తానా(35 సం.), A2 షేక్ సద్ధాం హుస్సైన్  (32 సం.) A3 షేక్ ఇమ్రాన్ హుస్సేన్ (31 సం.), A4 షేక్ జకీరున్నీసా (53 సం.) మరియు A5 షేక్ నజియా సుల్తానా  (33 సం.) లపై నేరం ఋజువైనందున ది.18.12.2025 వ తేదీన గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ బి.అబ్రహాం గారు నింధితులలో నలుగురికి (A1to A3 &A5) ఒకొక్కరికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- చొప్పున జరిమానా మరియు

A4 కు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శ్రీమతి కృష్ణ వేణి గారు, శ్రీ గెడ్డం రాజేశ్వర రావు గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, ప్రస్తుత కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.ఎస్.వి.నాగరాజు గారు, వారి ప్రాసెస్ సిబ్బంది మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 27 మంది సాక్షులను విచారించడం జరిగింది. అప్పటి కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ పి. చంద్ర శేఖర్ గారు ధర్యాప్తు చేసి చార్జ్ షీట్ వేసినారు.

ఈ కేసులో నింధితులకు శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులను మరియు సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ గారు ప్రత్యేకంగా అభినంధించారు.

* * *